తాగునీటి పైప్‌లైన్ పనులు వేగవంతం చేయండి

మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి : పురపాలక సంఘ పరిధిలో కంటి ఆసుపత్రి వద్ద అలాగే వాసవి థియేటర్ సందు వద్ద పైప్ లైన్ లీకులను అరికట్టే పనిని మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, పైప్‌లైన్ ఫిట్టర్ అప్పారావు లతో కలిసి కమిషనర్ లాలం రామలక్ష్మి పరిశీలన చేశారు. ప్రజా రవాణా కు ఇబ్బంది కలగకుండా త్వరిత గతిన పనులను పూర్తి చేసి తిరిగి నీటి సరఫరా యధా తధంగా ఇవ్వాలని మరియు పట్టణ పరిధిలో ఉన్న మిగతా లీకులను సైతం యుద్ధ ప్రాతిపదికన అరికట్టుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రాజాం రేషన్ డీలర్ల నూతన కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర-రాజాం: రేషన్ డీలర్ల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు లీలామాదవరావు ఆదేశాల మేరకు రాజాం మండలం రేషన్ డీలర్ల సమావేశం రాజాం లో జరిగింది. సమావేశంలో రాజాం మండలం రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఉరిటి సురేంద్ర, గౌరవాధ్యక్షులుగా సామంతుల సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు వెంపల వీర్రాజు, ప్రధాన కార్యదర్శి టంకాల లలిత కుమారి, కోశాధికారి వాకముల జోస్నా దేవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా తమవంతు బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తామని, అదేవిధంగా అధికారులను డీలర్లను సమన్వయపరుస్తామని, రేషన్ డీలర్ల సమస్యలను అతిత్వరలో పరిష్కరిస్తామని రేషన్ డీలర్ల సంక్షేమానికి కృషిచేస్తామని అన్నారు.

అనేక అనారోగ్యాలకు మూల కారణం మానసిక ఒత్తిడి

మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ

విశాలాంధ్ర-రాజాం: నేటికాలంలో మనిషి జీవన విధానంలో వచ్చిన మార్పులు కారణంగా బాల్యంనుండే విపరీతమైన ఒత్తిడిని అనుభవిస్తూ అనేక అనారోగ్యాలతో జీవిస్తున్నారు. పిల్లలనుండి వృద్ధులవరకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను నిర్వర్తించే క్రమంలో అధిక శ్రమను ఆలోచనలను కలిగి మానసికంగా కృంగిపోతున్నారు. దీనికి విరుగుడు ప్రతీ రోజు కొద్ది సమయం మంచి పుస్తక పఠనం, ధ్యానం, నృత్యం, సంగీతం, చిత్రలేఖనం, ఆటలు, గతంలో ఉన్న మంచి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకోవడం, పిల్లలతో, పెంపుడు జంతువులతో సమయాన్ని గడపడం, పచ్చని ప్రకృతి ఒడిలో సేద తీరడం లాంటి ఇష్టమైన మంచి అలవాట్లు వల్ల ఒత్తిడి కొంతవరకు తగ్గి, మనస్సుకు చాలా ఉపశమనం కలుగుతుందని, రాజాం పట్టణంలో నడికుప్పల తారకేశ్వరరావు ఆధ్వర్యంలో నడపబడుతున్న జ్ఞానజ్యోతి విద్యాలయంలో విద్యార్థులతో మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ తెలియచేశారు.

వరద బాధితులకై రెండో విడత కూరగాయలు సరఫరా

ఐదు టన్నులతో విజయవాడకు మరో ట్రక్కు

ప్రారంభించిన జేసీ సేతు మాధవన్

విశాలాంధ్ర-విజయనగరం: వరద బాధితుల సహాయార్థం జిల్లా యంత్రాంగం సరఫరా చేస్తున్న కూరగాయలతో రెండవ ట్రక్కు శుక్రవారం విజయవాడకు బయలుదేరింది. జిల్లాలో పలు రైతుబజార్‌ల నుంచి సేకరించిన ఉల్లి, బంగాళాదుంప, క్యాబేజ్, వంకాయలు, మిరప, దొండ కాయలు, అరటి తదితర రకాలకు చెందిన ఐదు టన్నుల కూరగాయలను వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో పంపించారు. జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ కలెక్టర్ కార్యాలయం వద్ద ట్రక్కును ప్రారంభించారు. జిల్లా నుంచి ఇప్పటికే తొలివిడత ఐదున్నర టన్నుల కూరగాయలతో ఒక ట్రక్కును పంపించడం జరిగిందని జె.సి. చెప్పారు. విజయవాడ పటమట రైతుబజార్‌లో ఈ కూరగాయలను స్థానికంగా వరద బాధితుల పంపిణీ నిమిత్తం అందజేయనున్నట్టు మార్కెటింగ్ ఏ.డి. బి.రవికిరణ్ తెలిపారు.

'ఈద్ మిలాద్ ఉన్ నబీ' పండగతో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసల్ సిస్టం రద్దు

ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం : 'ఈద్ మిలాద్ ఉన్ నబీ' పండగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు 16న శెలవుగా ప్రకటించిన నేపథ్యంలో సెప్టెంబరు 16న జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించాల్సిన "పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం"ను రద్దు చేసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, ఫిర్యాదులు చేసేందుకు జిల్లా పోలీసు కార్యాలయంకు వచ్చి ఇబ్బంది పడవద్దని ఎస్పీ వకుల్ జిందల్ కోరారు.

గ్రీవెన్స్ రద్దు

విశాలాంధ్ర-విజయనగరం: ఈనెల 16న మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించిందని, ఈ నేపథ్యంలో సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరగనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు కమిషనర్ పి.నల్లనయ్య ఓ ప్రకటనలో తెలిపారు. వివిధ సమస్యలపై అర్జీలు అందించడానికి వచ్చే ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

ప్రతివార్డులో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: స్వభావ్-స్వచ్ఛత-సంసార్ స్వచ్ఛత కార్యక్రమాలు ప్రతి వార్డు లో నిర్వహించాలని కమిషనర్ విశ్వేశ్వరరావు కోరారు. నెల్లిమర్ల నగర పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం వార్డుల్లో కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. సమావేశంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమా భాస్కర్, మెప్మా సిఎంఎం దన్నాన గోవింద రావు, సిఓ పోలినాయుడు పాల్గొన్నారు.

వరద బాధితులకు విద్యార్థులు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-గరివిడి: విజయవాడ వరద బాధితుల సహాయార్థం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల శివరాం విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు అందరు కలిసి విరాళాలు సేకరించడం జరిగింది. సుమారు రూ. 5516లు విరాళాలు సేకరించి సీఎం రిలీఫ్ ఫండ్ కు అందించడం జరిగింది. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు మీసాల శ్రీనివాసరావు, పాఠశాల చైర్మన్ కుమిలి రామునాయుడు, వైస్ చైర్మన్ దాసరి శాంతి పాల్గొన్నారు.

సీతం కళాశాలలో బీబీఏ కోర్సు ప్రారంభోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: విజయనగరం పట్టణం, స్థానిక గాజుల పరిధిలో గల సీతం కళాశాలలో శుక్రవారం బిబిఏ కోర్సు ప్రారంభోత్సవ వేడుకలు విద్యార్థులకు కోర్సుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా?కట్టమణి (వైస్ ఛాన్సలర్ - కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం) విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీ.బీ.ఏ కోర్సు ద్వారా విధ్యార్థులు మేనేజ్‌మెంట్, మార్కెటింగ్, ఫైనాన్స్, అకౌంటింగ్, మానవ వనరులు వంటి ప్రధాన వ్యాపార రంగాలపై సమగ్ర అవగాహన పొందవచ్చునన్నారు. వ్యాపార సమస్యలను విశ్లేషించడానికి, డేటాను అర్థం చేసుకోవడానికి, పరిమాణాత్మక మరియు గుణాత్మక పద్ధతులను ఉపయోగించి సమాచార నిర్ణయాలు తీసుకునే విద్యార్థులకు సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి కోర్సు ఉపయోగపడుతుందన్నారు. కళాశాల డైరెక్టర్ డా? మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ బీబీఏ కోర్సు ద్వారా విద్యార్థులకు వ్యాపారానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడం, ప్రాజెక్టులను నిర్వహించడం, వివిధ వ్యాపార సందర్భాలలో వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడం వంటి నైపుణ్యాలను బీబీఏ కోర్సు ద్వారా సీతం కళాశాలలో నేర్చుకోవచ్చన్నారు. ప్రిన్సిపల్ డా ద్వివేదుల రామమూర్తి మాట్లాడుతూ బీబీఏ తరువాత విద్యార్థులకు లాజిస్టిక్స్, ప్రొక్యూర్‌మెంట్, సప్లై చైన్ కోఆర్డినేషన్, ప్రపంచ వ్యాపార కార్యకలాపాల నిర్వహణ, ఎగుమతి/దిగుమతి కార్యకలాపాలు లేదా అంతర్జాతీయ మార్కెటింగ్ లలో ఉపాధి అవకాశాలు పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ మెనేజ్మెంట్ స్టడీస్ హెచ్.ఓ.డీ డా? యస్ వరూధిణీ, డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఉపాధ్యాయులు, కళాసాల విద్యార్థులు పాల్గొన్నారు.

మండలంలో ప్రభుత్వ భూములు కబ్జా

విశాలాంధ్ర-భోగాపురం: భోగాపురం మండలం వ్యాప్తంగా ప్రభుత్వ స్థలాలు కబ్జాలుకు గురవుతున్నాయని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల సంఘం ప్రతినిధి కొత్తల గౌరి నాయుడు అన్నారు. వీటిపై భోగాపురం మండల తహసిల్దార్ ఎం. సురేష్ కు శుక్రవారం కబ్జాలపై వినతి పత్రం అందజేశామన్నారు.ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ భోగాపురం మండలం వ్యాప్తంగా ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురైయ్యాయని, వాటిని ఆపవలసిన రెవిన్యూ యంత్రాంగ ఏమి పట్టనట్టు వ్యవహరిస్తుందని అయన అన్నారు. వచ్చిన ప్రతీ అధికారి నేనున్న కాలంలో కబ్జాలు జరగలేదు అని తప్పించుకోవడానికి ప్రయతిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. వీటన్నింటిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలన్నారు.

18న మిరాకిల్ ఎడ్యుకేషనల్ సొసైటీలో మెగా జాబ్ మేళా

29 ప్రముఖ కంపనీలలో 2500 పోస్టులకు ఇంటర్వ్యూలు

నిరుద్యోగులంతా సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: ఈ నెల 18 న నెల్లిమర్ల నియోజక వర్గం పరిధిలో భోగాపురం మండలం, ముంజేరు గ్రామం వద్ద నున్న మిరాకిల్ ఎడ్యుకేషనల్ సొసైటీలో ఎ.పి స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యం మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. నెల్లిమర్ల శాసన సభ్యులు లోకం నాగమాధవి తో కలసి కలెక్టర్ అయన ఛాంబర్లో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేతో కలసి జాబ్ మేళా కు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేసారు. ఈ సందర్భంగా కల్లెకర్ మాట్లాడుతూ 29 ప్రముఖ కంపనీలలో 2500 పోస్టులను భర్తీకి ఇంటర్వ్యూ లు జరుగుతాయని, జిల్లా నిరుద్యోగ యువతకు మంచి అవకాశమని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 18 నుండి 36 సంవత్సరాల మధ్య వయసు గల అభ్యర్థులు ఎస్ఎస్‌సి ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన వారికీ నెలకు 12 వేల నుండి 60 వేల వరకు జీతం లభిస్తుందని, స్థానికంగా, ఆంధ్ర పదేశ్ రాష్ట్రంలో, హైదరాబాద్ లో ఎక్కువ పోస్టులున్నాయని తెలిపారు. అభ్యర్థులు తమ సర్టిఫికేట్లతో ఉదయం 9 గంటలకు హాజరుకావాలని తెలిపారు. స్థానిక కంపనీలలో స్థానికులకు 10శాతం పోస్టులను కేటాయించాలని కంపెనీలను కలెక్టర్ కోరారు. అభ్యర్థులు http://forms.gle/Dzulwm8Gd8AgshBt లింక్ ద్వారా దరఖాస్తులు పెట్టుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు జేయేష్ 8297192497, తరుణ్ 8099461303, భాస్కర్ 7995691295 నెంబర్లకు కాంటాక్ట్ చేయాలనీ తెలిపారు. ప్రధానంగా బొల్లినేని హెరామ్స్, సునైనా క్రియేషన్స్, డెక్కన్ ఫైన్ కెమికల్స్, అరబిందో ఫార్మసీ, సినర్జీస్, ఎల్.జి.ఎలక్ట్రానిక్స్ , రెడ్డి లాబ్స్, అపోలో ఫార్మసీ, ముతూట్ ఫైనాన్సు, అమర్‌రాజా బాటరీస్, ఎయిర్టెల్, నవతారోడ్ ట్రాన్స్‌పోర్ట్, శ్రీరాం,వరుణ్ మోటార్స్, అల్ట్రా టెక్ సిమెంట్, అమెజాన్, టిసిఎల్, తదితర కంపనీలు ఈ జాబ్‌మేళాలో పాల్గొంటున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి గోవిందరావు డి.ఆర్.డి.ఎ కళ్యాణ చక్రవర్తి, ఉపాధి కల్పనా అధికారి అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు. ..

మాజీ కలెక్టర్ ని బురిడీ కొట్టిన రెవెన్యూ యంత్రాంగం

- రైతుల నెంబర్లతో ప్రభుత్వ భూమికి రిజిస్ట్రేషన్ - లబోదిబోమంటున్న రైతులు

- సర్వే నంబర్ల ప్రాప్తికి భూమి అప్పజెప్పాల్సిందిగా కలెక్టర్ ని ఆశ్రయించిన మాజీ కలెక్టర్

విశాలాంధ్ర-మెరకముడిదాం: రైతుల జిరాయితీ నెంబర్లతో ప్రభుత్వ భూమికి రిజిస్ట్రేషన్ మాజీ కలెక్టరే మోసపోవడం మెరకముడిదాం మండలంలో ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్ళగా.. మండలంలో కొర్లాం రెవిన్యూ పరిధిలో మాజీ కలెక్టర్ వీరబ్రహ్మయ్య 22 సంవత్సరాల క్రితం 20 ఎకరాల భూమిని కొనుగోలు చేయడం జరిగింది.అందులో రెండున్నర ఎకరాలగాను కొంత ప్రభుత్వ భూమి ఉంది.అయితే అప్పట్లో అమ్మిన రైతులు ఆ ప్రభుత్వ భూమికి కొన్ని నెంబర్లు వేసి పక్క రైతుల భూముల నంబర్లతో (సర్వే నెం 33 లో 12, 7, 13 సర్వే నెం 32 లో 1, 2, 9 మరియు సర్వేనెం 8లో 1) 7 సర్వే నెంబర్లతో వన్‌బి తెచ్చి తప్పుడు రిజిస్ట్రేషన్ చేసారు. అయితే ఆ భూమిని సర్వ్ నెంబర్ల ప్రాప్తికి అప్పజెప్పాలని కలెక్టర్‌కి మాజీ కలెక్టర్ వీరబ్రహ్మయ్య ఫిర్యాదుచేయడంతో రెవిన్యూ యంత్రాంగం గొంతులో వెలంకాయ పడ్డట్టయ్యింది. అయితే ఫిర్యాదు ప్రాప్తికి గురువారం రెవెన్యూ సిబ్బందిని తీసుకొని మాజీ కలెక్టర్ వీర బ్రహ్మయ్య కొర్లాం రెవెన్యూ పరిధిలో కొర్లాం ,బాడాం గ్రామ మధ్యలో ఉన్నటువంటి తన భూమి వద్దకు రెవిన్యూ సిబ్బందిని తీసుకొని రావడం జరిగింది.అయితే అక్కడకు వచ్చేసరికి తాను కొనుగోలు చేసిన భూమి తాలూకా సర్వే నంబర్లు పక్క రైతులు వి కావడంతో ఇటు మాజీ కలెక్టర్ అటు రైతులు అవాక్కయ్యారు.ఈ సందర్భం లో కొర్లాం గ్రామానికి చెందినటువంటి అన్యం పుణ్యం తెలి యని రైతులు ఒక దశలో ఆందోళనకు ఒత్తిడికి గురయ్యారు. ఇలా ఓ మాజీ కలెక్టర్ నే రెవెన్యూ సిబ్బంది తప్పుదోవ పట్టించిన వైనం మెరకముడిదాం మండలంలో చోటుచేసు కుంది. ఇక రెవెన్యూ యంత్రాంగము దీనికి ఏమి పరిష్కారం చూపుతారో వేచి చూడవలసిందే. కార్యక్రమంలో తహసిల్దార్ అజు రఫీ జాన్, డిప్యూటీ తాహసిల్దార్ గిరిధర్, సర్వే శ్రీనివాసరావు విలేజ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

25 ఏళ్ళు వెనుకబడిఉన్న వ్యవసాయరంగం

రెడ్డీస్ ఫౌండేషన్ డిప్యూటీ మేనేజర్ హరిబాబు

విశాలాంధ్ర-భోగాపురం: ప్రపంచీకరణ నేపథ్యంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందుతున్న వ్యవసాయ రంగం మాత్రం మన దేశంలో 25 ఏళ్ళు వెనుకబడిందని రెడ్డీస్ ఫౌండేషన్ డిప్యూటీ మేనేజర్ హరిబాబు అన్నారు. భోగాపురం విశాఖ డెయిరీ పాల కేంద్ర వద్ద స్థానిక రైతులతో రెడ్డీస్ ఫౌండేషన్ వారు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వ్యవసాయరంగంలో నూతన ఆవిష్కరణలు వచ్చి 25 ఏళ్ళు అవుతున్న వాటిని నేటికీ ఉపయోగించుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రస్తుతం వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్నకూలీల కొరత, పెట్టుబడి పెరిగిపోవడం, పండిన పంటను అమ్ముకోలేకపోవడం, దిగుబడి లేకపోవడం సమస్యలు ను అధిగమించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రెడ్డీస్ ఫౌండేషన్ కృషిచేస్తుందని తెలిపారు. వ్యవసాయరంగంలో నూతన ఆవిష్కరణలు ద్వారా యంత్రాలు ఉపయోగించి వ్యవసాయం సులభతరం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలో రైతులకు కావలసిన వ్యవసాయ యంత్రాలనుఅందుబాటులో ఉంచామని అన్నారు. ఇంకా రైతులు కావాలను కుంటే సబ్సిడీ మీద యంత్రాలు అంది స్తామని అన్నారు. రానున్న కాలంలో వర్షాలు సకాలంలో పడక పోవడం వల్ల నీటి కొరత ఎదుర్కోవలసి ఉంటుందని, దానిని అధిగమించేందుకు ఉన్న తక్కువ నీటి వనరులు ఉపయోగించి పంటలు పండించాల్సి వస్తుందని వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా రైతులకు ఉచితంగా పండ్ల మొక్కలు అందిస్తామన్నారు. వ్యవసాయాధికారి హరికృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం రైతులకు మేలు చేయడానికి రెడ్డీస్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. వారికీ అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డీస్ ఫౌండేషన్ ఏరియా మేనేజర్ దేముడుబాబు, భోగాపురం మండల కమ్యూనిటీ ఫెసిలిటేటర్ సతీష్, ఉదయ్ కుమార్, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు మేధావి ఏచూరి మరణం తీరని లోటు

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వర రావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం కమ్యునిస్టు ఉద్యమానికి తీవ్ర లోటని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. కామేశ్వర రావు అన్నారు. శుక్రవారం స్థానిక అమర్ భవన్ లో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సంధ్బంగా వారు మాట్లాడుతూ ఏచూరి మృతికి సిపిఐ జిల్లా సమితి తీవ్ర సంతాపం ప్రకటిస్తుందని కమ్యూనిస్టు పార్టీలో గొప్ప మానవతావాది , సిద్ధాంతకర్త, ఆర్థికవేత్త సీతారాం ఏచూరి అని ఆయన మరణం కమ్యూనిస్టు వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొందన్నారు. రాజ్యసభ ఎంపీగా పని చేస్తున్న కాలంలో దేశంలో రైతు పేద ప్రజల కార్మికుల విముక్తి కోసం తన రాజకీయ జీవితాన్ని త్యాగం చేసిన ఆయన సంఘ్ పరివార్, మతతత్వానికి వ్యతిరేకంగా సాగిన పోరులో సవాలను దీటుగా ఎదుర్కొన్నారు. అనేక దశల్లో ఆయన జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసే రాజకీయ ఎత్తుగడలను రూపొందించడం లో కీలక పాత్ర పోషించారని అన్నారు .మరణంలోనూ కమ్యూనిస్టు ఆదర్శాలకు ప్రతీకగా నిలిచిన ఆయన తన మరణానంతరం.. అంతిమ సంస్కారాలు, దహనాలు చేయవద్దని.. భవిష్యత్తు వైద్యులకు ఉపయోగపడే విధంగా వైద్య కళాశాలకు తన భౌతిక దేహాన్ని అప్పగించాలని కుటుంబ సభ్యులను కోరిన కామ్రేడ్ ఏచూరి. ఆయన కోరుకున్న విధంగాన్యూఢిల్లీలోని ఎయిమ్స్ కు ఆయన దేహాన్ని ఎల్లుండి అప్పగించన్నారన్నారు. ఏచూరి జీవితం కమ్యూనిస్టు ఉద్యమానికి ఆదర్శ నిలయమని, అయిన ఆశయ సాధనకు పార్టీ సభ్యులు సానుభూతి పరులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రవణ, జిల్లా సహాయ కార్యదర్శులు బుగత అశోక్, ఏ. ఆనంద్ రావు, కార్యవర్గ సభ్యులు ఎస్. రంగరాజు, ఎన్.నాగభూషణం, జిల్లా సమితి సభ్యులు ఎ. జగన్నాధం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కబ్జా కోరుల నుండి మా భూమిని కాపాడండి..



విశాలాంధ్ర-రామభద్రపురం : మండల కేంద్రంలో 26వ నెంబర్ జాతీయ రహదారి నీ ఆనుకొని హైస్కూల్ ప్రహరీ ప్రక్కన తమకు వారసత్వంగా సంక్రమించే విలువైన 12 సెంట్లు భూమిని వేరే వ్యక్తులు కబ్జా చేస్తున్నారని వారి చెరనుండి మమ్మల్ని కాపాడాలని మూడడ్ల ఆదిలక్ష్మి అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఆ స్థలం వద్ద ఆమె విలేకరులతో మాట్లాడారు. గతంలో మా మామగారైన మూడడ్ల సత్యనారాయణ జిల్లా పరిషత్ హైస్కూల్ కు రెండు ఎకరాలు జిరాయితీ భూమిని ఇవ్వడం జరిగిందని అన్నారు. హైస్కూల్ కి ఇవ్వగా మిగిలిన 12 సెంట్లు భూమి అక్కడ ఉందని, ఈ మధ్యకాలంలో మండల కేంద్రంలో భూములకు విలువ పెరగడంతో దానిపై కొంతమంది వ్యక్తులు కన్ను పడిందని అన్నారు. మా జీవనాధారం కోసం మా మామగారు వారసత్వముగా మాకు సంక్రమించే 12 సెంట్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. తక్షణమే రెవెన్యూ వారు స్పందించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆ స్థలంపై ధర్నాలు నిరాహార దీక్షలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు మహంతి ధనంజయ పాల్గొన్నారు.

సత్యమే గెలిచింది

ఆప్ రాష్ట్ర అధికార ప్రతినిధి దయానంద్

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కు సుప్రీం కోర్ట్ బెయిల్ ఇవ్వడం పట్ల ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కె.దయానంద్ హర్షం వ్యక్తం చేసారు. కేజ్రీవాల్ కు బెయిల్ రాకుండా బీజేపీ ఎన్ని కుట్రలు పన్నినా చివరికి సత్యమే గెలిచిందని వ్యాఖ్యానించారు. లిక్కర్ కేసులో అవినీతి జరిగినట్లు ఎటువంటి ఆధారాలు లేకపోయినా కేవలం ఆమ్ ఆద్మీ పార్టీని, సీఎం కేజ్రీవాల్ ను అప్రతిష్టపాలు చేసేందుకే అక్రమ కేసు పెట్టి దాదాపు ఆరు నెలలుగా జైలులో పెట్టడం బాధాకరమని అన్నారు. తమను ప్రజాస్వామ్యయుతంగా ఎదుర్కొలేకనే బీజేపీ ఇటువంటి నిరంకుశ చర్యలకు పాల్పడుతుందని అన్నారు. బీజేపీ పాలనలో అక్రమార్కులు యదేచ్ఛగా తిరుగుతుంటే నిజాయితీపరులు మాత్రం అక్రమ కేసుల్లో జైలుకెళ్తున్నారని, లిక్కర్ కేసులో తమ నేతలకు క్లీన్ చిట్ రావడం ఖాయమని జోశ్యం చెప్పారు.

ఆసుపత్రిని సందర్శించిన ఆర్డీవో సాయిశ్రీ, తాసిల్దార్ శ్రీను

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం స్థానిక ఎన్నారై ఆస్పత్రిలో గురుకుల పాఠశాల విద్యార్థి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన పైన రెవెన్యూ డివిజనల్ అధికారి సాయిశ్రీ, తాసిల్దార్ శ్రీను ఆస్పత్రిలో క్షతగాత్రుని పరిస్థితి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను రెవిన్యూ అధికారి సాయి శ్రీ ఆదేశించారు. ముందుగా ఆసుపత్రి వద్ద రెవెన్యూ డివిజనల్ అధికారి సాయి శ్రీ, విద్యార్థులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.

రైతులకు కావలసిన విద్యుత్‌పై సమస్యలు రాకుండా చూడాలి : జెడ్పీ చైర్మన్ మజ్జి

విశాలాంధ్ర-తెర్లాం: గ్రామ పంచాయితీల్లో రైతులకు కావలసిన విద్యుత్‌పై సమస్యలు రాకుండా చూడాలని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలో సర్వసభ్య సమావేశానికి హాజరైన జెడ్పీచైర్మన్ తెర్లాం మండలంకు విద్యుత్ సమస్యలపై తెలుసుకున్న చైర్మన్ విద్యుత్ అధికారులతో ఆయన మాట్లాడారు. ఈ మండలం కు సంబంధించి గ్రామ పంచాయితీల్లో, అలాగే రైతులకు కావలసిన విద్యుత్‌పై సమస్యలు రాకుండా చూడాలని విద్యుత్ అధికారులకు ఆదేశించారు. ప్రజలకు విద్యుత్ వల్ల ఎటువంటి సమస్యలు లేకుండా మీ డిపార్ట్మెంట్ ద్వారా సిబ్బంది తో మార్పులు చేసి విద్యుత్ సరఫరా ఎవరికీ ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఈ విద్యుత్ వైర్లు, స్థంబాలు మార్పులు చేర్పులు చేసేందుకు జెడ్పి ఛైర్పర్సన్ నిధులు నుంచి రూ.10 లక్షలు తెర్లాం మండలానికి ప్రజలను దృష్టిలో పెట్టుకుని నిధులు మంజూరు చేస్తున్నానని, తక్షణమే ఈ పనులు ప్రారంభించి విద్యుత్ వలన ఎవరికీ ప్రాణహాని రాకుండా చూడవలసిన భాద్యత మీపై ఉందని, వెంటనే ఈ పనులు ప్రారంభించాలని తెర్లాం విద్యుత్ ఏఈ కు జిల్లా చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆదేశించారు.

విద్యార్థుల వితరణ భేష్ : కలెక్టర్ డా. బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: వరద బాధితులను ఆదుకొనేందుకు విద్యార్థులు చూపించిన చొరవను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అభినందించారు. నెల్లిమర్ల మండలం జరజాపేట జిల్లాపరిషత్ విద్యార్థులు, విజయవాడ వరద బాధితుల కోసం తమవంతు చిరు సాయం అందించడంతోపాటు, పలువురి దగ్గరనుంచి విరాళాలను సేకరించారు. పాఠశాలలో ఉన్న సుమారు 200 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. వీరు సేకరించిన మొత్తం రూ.22,000 ను, జిల్లా కలెక్టర్ అంబేద్కర్‌కు డిడి ద్వారా శుక్రవారం సాయంత్రం అందజేశారు. విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్, జెడ్‌పి స్కూల్ హెడ్‌మాష్టర్ వద్దా ఆదినారాయణ పాల్గొన్నారు.

కేదార్నాథ్ లో చిక్కుకున్న భక్తులు

గమ్యానికి చేర్చండి :ఎంపి కలిశెట్టి



విశాలాంధ్ర-విజయనగరం : కేదార్నాథ్ దో దాం యాత్ర కు వెళ్లిన భక్తులు వాతావరణం అనుకూలించక పోవడంతో అక్కడ చిక్కుకుపోయి ఇబ్బందులు పడుతున్నారు.వీరిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారుకూడా వుండగా విజయ నగరం జిల్లా కు చెందిన. కె శ్రీనివాసరావు, హేమలత వున్నట్లుగా తెలుస్తోంది. మొత్తం 18మంది కేదార్నాథ్ యాత్రకు వెళ్లి తిరుగు ప్రయాణంలో బద్రీనాథ్ వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు.గురువారం కేదార్నాథ్ లోవర్షాల కారణంగా వాతావరణం అనుకూలించక పోవడంతో అక్కడ హెలికాప్టర్ ప్రయాణాలను నిలిపివేశారు.దీంతో గురువారం కేదార్నాథ్ నుంచి బద్రీనాథ్ వెళ్ళవలసిన వారిలో నలుగురు కేదార్నాథ్ లోనే వుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఓ వైపు వర్షాలు పడుతుండడం,మరో వైపు తీవ్రమైన చలితో వారంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓపెన్ టెంట్ లో వుండ వలసి రావడంతో వర్షం,చలి వల్ల ఇబ్బందులు పడుతున్నారు. వీరంతా తిరుగు ప్రయాణంలో కేదార్నాథ్ నుంచి రాంపూర్ వరకు హెలికాప్టర్ లో వచ్చి అక్కడ నుంచి బద్రీనాథ్ కు వెళ్లే విధంగా ఏర్పాట్లు చేసుకున్నారు.వాతావరణం అనుకూలించకపోవడంతో స్థానికంగా ఏర్పాటు చేసిన టెంట్లలో తలదాచుకుంటున్నారు.అయితే చలి తీవ్రత ఎక్కువగా వుండడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలుస్తోంది.శుక్రవారం ఉదయం వాతావరణం అనుకూలిస్తే కేదార్నాథ్ నుంచి రాంపూర్ వరకు హెలికాప్టర్ లో చేరుకునే అవకాశం వుంది.కేదార్నాథ్ లో చిక్కుకున్న భక్తులు తమకు తెలిసిన వారిద్వారా విషయం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు కేదార్నాథ్ లో చిక్కుకున్నవారిని గమ్య స్థానాలకు చేర్చాలని ఢిల్లీలోని రెసిడెన్స్ కమిషనర్ ను అభ్యర్థించారు.కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు అక్కడి పరిస్థితి తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE M.A.C.T.-CUM- PRL. DISTRICT JUDGE AT VIZIANAGARAM
M.O.P. 81/2023,

Between;
Smt. **Kilaparthi Ramanamma** and Others ...Petitioners

And:
Gedela Nageswara Rao and others ...Respondents

4th Respondent:
Sambana Prasad Rao S/o late Papa Rao, Hindu, aged about 55 years, resident of Tekkali village and mandal, Srikakulam District., the Driver of the lorry bearing No.A.P.16 TJ 6317.

5th Respondent:
Potluri Ananda Ravi Sankar, Hindu, aged about 54 years, resident of Plot No.26 B, Opposite Jyothi lodge, Kondapalli, Ibrahimpatnam, Krishna District., the Owner of the lorry bearing No.AP 16 TJ 6317.

Please take notice that the above named petitioners filed the above **M.V.O.P 81/2023** against both of you and others for claiming compensation on account of death of husband of the 1st petitioner in a motor vehicle accident and the matter coming for your appearance and stands posted to **30- 09-2024,** on that day your personally or through your Advocate attend before the Honorable Court at **10-30** A.M., failing which the Honorable Court will be heard and determined in your absence exparte as per Law.

P.S.R.MURTHY., Advocate
Vizianagaram.
94403 45113

డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

విశాలాంధ్ర-రామభద్రపురం : ప్రతి వాహనదారుడు కి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని స్థానిక ఎస్సై వెలమల ప్రసాదు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై బైపాస్ జంక్షన్లో వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు సక్రమంగా లేకపోతే కేసు నమోదు చేస్తామని అన్నారు. వాహనానికి భీమ కచ్చితంగా ఉండాలని అన్నారు. అలాగే వాహనానికి రిజిస్ట్రేషన్ నెంబర్ ఉండాలని, లేనియెడల వాహనాన్ని సీజ్ చేయవలసి వస్తుందని అన్నారు. ద్విచక్ర వాహనదారుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నారాయణ హెడ్ కానిస్టేబుల్ ప్రసాదు కానిస్టేబుల్ విష్ణు పాల్గొన్నారు.

వాడిగా వేడిగా ఎల్ కోట మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-లక్కవరపుకోట: లక్కవరపుకోట మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో అధ్యక్షులు గేదెల శ్రీనివాసరావు అధ్యక్షతన మధ్యాహ్నం సుమారు రెండున్నర గంటల సమయంలో ప్రారంభం అయ్యింది శ్రీరాంపురం గ్రామానికి ప్రధానంగా విద్యుత్ సమస్య గ్రామం అంతా ఉందని లో వోల్టేజ్ వలన విద్యుత్తుకు అంతరాయం ఏర్పడి ఇబ్బందులు ఎదురవుతున్నాయని సర్పంచ్ వడ్లమాని సావిత్రి సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ ఏఇ సమస్యను వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్లో మండలంలో 11 హెక్టార్లు భూమి ఉన్నప్పటికీ 9000 హెక్టార్లలో పంట నమోదు కు ఈనెల 17 వరకు ఈ క్రాఫ్ట్ నమోదుకు అవకాశం మండల వ్యవసాయ అధికారి స్వాతి తెలిపారు. ఉపాధి హామీ పథకం పనులు నిర్వహణకు గ్రామసభలు ద్వారా తీర్మానం చేసి పనులు ప్రతిపాదించి ప్రభుత్వానికి నివేదించాలని ఒక బూటకమని నామమాత్రంగా గ్రామసభలు నిర్వహించి అనంతరం నిధులు ఎంత కేటాయించి పడింది అనేది కనీస గ్రామ సర్పంచ్కు తెలియకుండా పనులు ప్రతిపాదనలు చేయడం నిధులు ఎంత కేటాయించారనేది స్పష్టత లేకుండా గ్రామ సభలో నిర్వహించడం అనేది అధికార పార్టీ ఎత్తుగడలని చందులూరి ఎంపీటీసీ సభ్యులు ఎడ్ల కిషోర్ ఉపాధి హామీ ఏపీవో ఎం విజయలక్ష్మిని నిలదీశారు. వెలుగులో పనిచేస్తున్న వివో ఏ లను తొలగించి ప్రభుత్వ మారిన తర్వాత కొత్తవారిని నియమించడం వారి జీవనోపాధి దెబ్బతీసే విధంగా నూతన ప్రభుత్వం నాయకులు గ్రామాల్లో వ్యవహరిస్తున్నారని ఇది ఎంతవరకు కరెక్ట్ అని వెలుగు ఏపిఎం అప్పలనాయుడుని చందులూరి ఎంపీటీసీ సభ్యులు ఎడ్ల కిషోర్, రేగ ఎంపీటీసీ సభ్యులు బి గణపతి సభలో గందరగోళం సృష్టించారు. ఈ సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు కలగజేసుకుని పాతవారిని తొలగించి కొత్తవారిని నియమించడం అధికారులు తాలూకా వైఖరికి నిదర్శనమని అధికారులను నిలదీశారు డ్వాక్రా మహిళలైన గ్రామైక్య సంఘం తీర్మానాలు చేయకుండా కొత్తవారిని ఉద్దేశపూర్వకంగా తొలగించి కొత్తవారిని నియమించడం అధికార పార్టీ చేస్తున్న కుట్రలో భాగంగా ఉందని ఆయన అన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చాక గ్రామస్థాయిలో నాయకులు ఆగడాలు మరింత హెచ్ మీరుతున్నాయని అన్యాయాలకు ఒడిగడుతున్నారని సభలో ఎక్కువ సమయం ఈ ఒక్క అంశం మీద చర్చ జరిగిందని వెలుగు అధికారులు సరైన సమాధానం ఇవ్వకపోవడం వలన ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు సంతృప్తి చెందలేదు ఇటువంటి చర్యల పైన సభ తీర్మానాలను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లే విధంగా ఎంపీడీవో కే రూపేష్ చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ఎంపీడీవోను కోరారు. ఈ యొక్క సమావేశానికి ప్రస్తుత అధికార పార్టీ సర్పంచులు తామరపల్లికి చెందిన ముచ్చు భాస్కరరావు, శ్రీరాంపురం నకు చెందిన వడ్లమాని సావిత్రి తప్ప మిగతా వారందరూ వైసీపీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు హాజరయ్యారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు హాజరు తక్కువ ఉండటం వలన వైసీపీ నాయకులు హవా ఈ సభలో జరిగిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ డి ఎం జి ఎన్ ప్రసాదరావు, వైశాంపిపి శ్రీనివాసరాజు, ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్నకు గణనాధుని ఆశీస్సులు ఉండాలి

చీపురుపల్లి నాయకుల విన్నపం

లావెర్ రోడ్‌లో టీడీపీ ఆధ్వర్యంలో భారీ అన్నదానం

విశాలాంధ్ర-చీపురుపల్లి: రాష్ట్రాభివృద్ధి కొరకు నిరంతరం కృషి జరుపుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి గణనాధుని ఆశీస్సులు మెండుగా లభించాలని చీపురుపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు తెలుగుదేశం నాయకులు గణనాధుని వేడుకున్నారు. శుక్రవారం నాడు స్థానిక లావేరు రోడ్డులో తెలుగుదేశం పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు గవిడి నాగరాజు సారధ్యంలో ఏర్పాటుచేసిన మహా గణనాధుని విగ్రహానికి టీడీపీ నాయకులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు తనయుడు కిమిడి మల్లిక్ నాయుడు, మాజీవి పెద్ద బాబురావు, రౌతు కామ నాయుడు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విసిన గిరి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముల్లు రమణ, పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా కన్వీనర్ ఆరతి సాహు, మహిళా ప్రతినిధి సబ్బి సోనియా, తదితరులు గణనాధునికి పూజలు నిర్వహించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం కృషి జరుపుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మరింత శక్తిని ప్రసాదించాలని గణనాథుని మొక్కుకున్నారు. ఎన్నికల హామీలలో భాగంగా ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ప్రజలు అందుకుంటున్న కూటమి ప్రభుత్వానికి వినాయకుని ఆశీస్సులు ఉండాలని అన్నారు. అకాల వర్షాల కారణంగా విజయవాడ ప్రాంతంలో వరదల్లో చిక్కుకున్న బాధితులకు నిరంతరం అందుబాటులో ఉంటూ బాధితుల సంక్షేమం కొరకు కృషి జరుపుతున్న చంద్రన్న తో పాటు తెలుగుదేశం జనసేన నాయకులకు కూడా గణనాథుని ఆశీస్సులు లభించాలన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన కార్యకర్తలు పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

చీకటి క్రీడలకు నిలయంగా క్రీడా ప్రాంగణం

-కోటిన్నర ప్రజాధనం వృధా -పట్టించుకోని పాలకులు

నిరుపయోగంగా దర్శనమిస్తున్న అసంపూర్తి క్రీడా ప్రాంగణం

విశాలాంధ్ర-చీపురుపల్లి: సొమ్ము సర్కార్దే కదా ఎలా పోతే మనకేంటి అనుకుం టున్నట్లు పాలకులు అధికారులు పనితీరు దర్శనమిస్తుందంటూ పలువురు ఆరోపిస్తున్నారు, కోటిన్నర రూపాయల ప్రజాధనాన్ని వృధాగా పారబోసిన వైనం చీపురుపల్లి నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో కానరావడం పట్ల పలువురు క్రీడాకారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కోటిన్నర రూపాయల ఖర్చు చేసి అసంపూర్తిగా నిర్మాణాన్ని విడిచిపెట్టి వదిలేయడంతో నిరుపయోగంగా ఈడ నిర్మాణ సముదాయం దర్శనమిస్తోంది. గ్రామీణ ప్రాంతాల నుండి పలు క్రీడలలో ఎంతో ప్రతిభ ఉన్నప్పటికీ యువత తమ ప్రతిభను నిరూపించుకోలేక కనుమరుగవుతున్నారన్న ఉద్దేశంతో గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ధ్యేయముతో 2012లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల కొరకు చీపురుపల్లి గరివిడి పట్టణాల మధ్య కొండ ప్రాంతాన్ని ఆనుకొని కోటిన్నర లక్షల రూపాయల వ్యయంతో క్రీడా ప్రాంగణం నిర్మాణమునకు శంకుస్థాపన జరిపారు. అప్పటి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పాడి పరిశ్రమ, మత్స్యశాఖ, మంత్రి ఎం విశ్వరూప్, పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఎం మహేందర్ రెడ్డి, అప్పటి పార్లమెంటు సభ్యురాలు బొత్స ఝాన్సీ లక్ష్మిలు సంయుక్తంగా 14. 9. 2012న ఈ ప్రాంతంలో క్రీడా ప్రాంగణం నిర్మాణం కొరకు కోటిన్నర రూపాయల వ్యయంతో శంకుస్థాపన జరిపారు. అయితే భవన నిర్మాణం సగం పూర్తిచేసి మధ్యలోనే పనులను నిలిపివేయడంతో ప్రస్తుతం ఆ భవనం చీకటి క్రీడలకు నిలయంగా మారిందంటూ పలువురు క్రీడాకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్పటి ప్రభుత్వ లక్ష్యం పూర్తి కాకపోవడంతో క్రీడాకారులు నిరాశకు గురవుతున్నారు. ప్రస్తుత పాలకులైన ఈ సమస్య పట్ల దృష్టి సారించి వృధాగా పోతున్న కోటిన్నర రూపాయల ప్రజాధనాన్ని వాడుకులోకి తీసుకువచ్చి ,భవన నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు క్రీడాకారులకు కావలసిన వసతులు కల్పించాలంటూ పలువురు క్రీడాకారులు కోరుతున్నారు. కొండల మధ్య వృధాగా ఉన్న ఈ భవనం పగటిపూట పశువుల కాపులకు, మందుబాబులకు నిలయం కాగా, చీకటి పడిన తర్వాత చీకటి క్రీడలకు అణువుగా మారింది అటూ పలువురు ఆరోపిస్తున్నారు. ఈ భవనం కొండ ప్రాంతంలో నిర్మాణం చేయడం వలన, వాడుక లేకపోవడం వలన అసాంఘిక కార్యక్రమాల నిర్వాహకులు విచ్చలవిడిగా ఈ భవనాన్ని వాడుకోవడంతో పగటిపూట కూడా ఆ ప్రాంతంలో సంచరించడానికి సామాన్యులు సైతం భయాందోళనలకు గురవుతున్నారు. వృధాగా పడి ఉన్న ఈ భవనం కొండ ప్రాంతంలో ఉండడంతో విషసర్పాలకు కూడా నిలయంగా మారింది. ఈ భవనానికి సమీపంలో సమీకృత వసతిగృహం ఉండడంతో వసతి గృహం లోకి కూడా కొన్ని సమయాల్లో విష సర్పాలు సంచరిస్తున్నాయంటూ విద్యార్థులు వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో ఓ విద్యార్థికి పాము కాటేయడంతో వసతి గృహ విద్యార్థులు కూడా భయాందోళనకు గురవుతున్నారు... ఇప్పటికైనా పాలకొల్లు దృష్టి వృధాగా పడి ఉన్న క్రీడా ప్రాంగణం భవనాన్ని వాడుకులో తీసుకొచ్చి ప్రజాధనాన్ని సద్వినియోగం చేయాలని పలువురు సూచిస్తున్నారు.

సీతారాం ఏచూరి కి ఘన నివాళులు

విశాలాంధ్ర-గజపతినగరం: సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం పురిటిపెంట గ్రామ సచివాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు సీతారాం ఏచూరి సిపిఎం పార్టీ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి విద్యార్థి నాయకుడిగా అనేక పోరాటాలు చేసి ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరు నడిపిన కాలంలో అజ్ఞాతవాసం కూడా గడిపిన నాయకుడని సంకీర్ణ రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకున్నారు అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకే ఉద్యమాలు నిర్వహించారని అలాగే ప్రభుత్వ రంగ సంస్థల కాపాడడంలోనూ దేశ విదేశీ వ్యవహారాల్లో సామ్రాజ్య వాద జోక్యానికి వ్యతిరేకంగా పోరాటంలో తనదైన ముద్ర వేసుకున్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు హరికృష్ణ వేణి ఎస్ బంగారు లక్ష్మి గౌరమ్మ సిఐటియు నాయకులు అప్పలరాజు కృష్ణ గోవింద భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు

విశాలాంధ్ర-మెంటాడ : సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం మెంటాడలో ప్రజా నాయకుడు సీతారాం ఏచూరి సిపిఎం పార్టీ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాకోటి రాములు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి ,విద్యార్థి నాయకుడి గా అనేక పోరాటం నిర్వహించి ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరు నడిపిన కాలంలో అజ్ఞాతవాసం కూడా గడిపిన నాయకుడు. ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా అధ్యక్షుడిగా, కార్యదర్శిగా పనిచేశారు.అలాగే ముఖ్య అతిథి జనవిజ్ఞాన వేదిక జాతీయ కార్యదర్శి గంట్రేటి అప్పలనాయుడు మాట్లాడుతూ అంచెలంచెలుగా రాజకీయ ప్రస్థానంలో సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులుగా పొలిట్ బ్యూరో సభ్యులుగా ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. అలాగే రాజ్యసభ సభ్యుని రాజకీయాలకతీతంగా సేవలందించి మన్ననలు పొందారు. దేశ పరిస్థితులను అధ్యయనం చేసి అనేక సమస్యల మీద పోరాడారు సంకీర్ణ రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకున్నారు. యూపీఏ ప్రభుత్వం ఏర్పడేటప్పుడు ప్రజల పక్షాన నిలిచే చట్టాలైన ఉపాధి హామీ అటవీ హక్కుల సమాచార హక్కు చట్టం లను సాధించడంలో కీలకపాత్ర పోషించారు. మత తత్వానికి వ్యతిరేకంగా మంచి భూమిక పోషించారు. ఆయన బాటలో నడుస్తూ దేశ రక్షణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు, అలాగే దేశ భవిష్యత్తు కై ఉద్యమాలు నిర్వహించారని అలాగే ప్రభుత్వ రంగ సంస్థల కాపాడడంలోనూ దేశ విదేశీ వ్యవహారాలలో సామ్రాజ్య వాద జోక్యానికి వ్యతిరేకంగా పోరాటంలో తనదైన ముద్ర వేసుకున్నారని, అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకు వీరోచిత పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారని ఉత్తరాంధ్ర ప్రజలు ఇలవేల్పు స్టీల్ ప్లాంట్ ను ఉత్తరాంధ్ర ప్రజలు నిలుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి రాజగోపాల్, సిఐటియు మండల అధ్యక్షురాలు పి వరలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు సన్యాసమ్మ,కొండమ్మ, పి శ్రీను , జి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం నేత సీతారాం ఏచూరికి నెల్లిమర్లలో ఘననివాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల : నెల్లిమర్లలో సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరికి వామపక్ష నాయకులు శుక్రవారం ఘన నివాళ్లర్పించారు. సిపిఐ, సిపిఎం, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల నాయకులు మొయిద పాపారావు, కిల్లంపల్లి రామారావు, కాళ్ల అప్పల సూరి ఏచూరి చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లర్పించారు. వారు మాట్లాడుతూ ఏచూరి మరణం వామపక్షాల ఉద్యమానికి తీరని లోటని అన్నారు. సీతారాం మరణాన్ని తాడిత పీడిత ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారని చెప్పారు.

గణేష్ నవరాత్రులు సందర్భంగా అన్నదానం

పాల్గొన్న రామమల్లిక్ నాయుడు

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి పట్టణం లావేరు రోడ్డు గవిడి వీధిలో వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వ రుని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు దర్శించు కుని ప్రత్యేక పూజలు చేశారు. టీడీపీ యువ నాయకులు,రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భం గా రామమల్లిక్ నాయుడు మాట్లాడుతూ.. చేపట్టే ఏ పనికైనా విఘ్నాలు రాకుండా ఉండాలని వినాయకుడికి మొదటి పూజలు చేస్తారన్నారు. తెలుగు ప్రజలందరికీ ఈ సంవత్సరం ఎటువంటి విఘ్నాలు లేకుండా చూడాలని రామ మల్లిక్ నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దానాలలో అనేక రకాలు ఉన్నా, అన్నిట్లోకి అన్నదానం మహాదానమని అన్నారు. ఆ విగ్నేశ్వరుని కరుణాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు యువనేత రామమల్లిక్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమం లో టీడీపీ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

గాడి తల్లి కాలనీలో కమ్యూనిటీ హాల్ స్థలాన్ని పరిశీలించిన తహాశీల్దార్ శ్రీను

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం గొల్లపల్లి 10 వ వార్డ్ అంబేద్కర్ కాలనీ ఇళ్ల నిర్మాణం కు 1994 సంవత్సరం లో ప్రజలు అవసరాలు కోసం ఉంచి న 25 సెంట్లు స్థలము అప్పట్లో కాలనీవాసులు శ్రీ దాడితల్లి కమ్యూనిటీ హాల్ కోసం ఉంచిన స్థలాన్ని తహాశీల్దార్ ఎం శ్రీను మండల సర్వేయర్ సతీష్ కుమార్ తో స్థలాన్ని పరిశీలన చేశారు.

ఎమ్మెల్యే బేబీ నాయన పిలుపుతో ఏపీ సీఎం సహాయనిధికి చేరుతున్న విరాళాలు

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణంలో శ్రీలక్ష్మి బాలాజీ ప్రమోటర్స్ (జూట్‌మిల్) తమవంతుగా రెండు లక్షలు రూపాయలు చెక్కును విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన)కి నగదు ను అందజేశారు. విరాళాధాతలకు ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబినాయన) కృతజ్ఞతలు తెలిపారు.

ధర్మవరం పాఠశాల లో జాతీయ హిందీ దినోత్సవం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం నాడు జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా వేడుకలు నిర్వహించినట్లు హెచ్ఎంబి ఉమా మహేశ్వరరావు తెలిపారు. శనివారం జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న వెంపడాపు ఈశ్వరరావు దగ్గర గతంలో గొల్జామ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుకున్న బొద్దాం గ్రామానికి చెందిన గొల్జామ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి జామి వెంకటరమణ వేసినటువంటి సైకత శిల్పం ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సైకత శిల్పం తయారీ లో విద్యార్థి జామి వెంకటరమణ కు గౌతమ్, విజయ్, మోహన్, అప్పారావు అనే విద్యార్థులు సహకరించారు. మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేశారు. పలువురు విద్యార్థులు హిందీ లో మాట్లాడారు. హిందీ దినోత్సవం సందర్భంగా హిందీ ఉపాధ్యాయులు వెంపడాపు ఈశ్వరరావు ను హెచ్ఎం మరియు ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై ఎంపీపీ సమీక్ష

విశాలాంధ్ర-నెల్లిమర్ల: మండలంలోని అన్ని పంచాయతీల్లో చేపట్టబోయే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులతో ఎంపీపీ అంబల్ల సుధారాణి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాబోయే మూడేళ్లలో గ్రామాల్లో చేపట్టబోయే ఉపాధి పనులపై తీర్మానం చేస్తున్నట్లు చెప్పారు. సదరు తీర్మానాన్ని జిల్లా కలెక్టర్ కు పంపిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో సౌత్ సెంట్రల్ రైల్వే సలహా మండలి సభ్యులు అంబల్ల శ్రీరాములనాయుడు, వైస్ ఎంపీపీ సారిక వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సహకరిస్తాం

విశాలాంధ్ర-విజయనగరం : గాజులరేగ నారాయణ పబ్లిక్ స్కూల్. విద్యార్థులు వరద బాధిత సహాయార్థం విరాళాలను సేకరించే కార్యక్రమం చేపట్టారు. పాఠశాలలో వరద భాదిత సహాయ నిది" పేరిట బాక్స్ ఏర్పాటుచేసి, విరాళాలను సహాయనిధి బాక్స్ వేసారు. పాఠశాల కరస్పాండెంట్ మొయిద నారాయణరావు మాట్లాడుతూ పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు చేయడం వల్ల విద్యార్థులకు ఆవదలో ఉన్న వారిని ఆదుకోవడం భాద్యత అనే విషయాన్ని తెలియవరచడం జరిగిందన్నారు.

అలరించిన గాత్ర సంగీతం

విశాలాంధ్ర-విజయనగరం: వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహారాజ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరిస్తున్నాయి.ఉత్సవాల సందర్భంగా శుక్రవారం సాయంత్రం కళాశాల గాత్ర విభాగ విద్యార్థులు ఆలపించిన పలు కీర్తనలు ఆహుతుల ప్రశంసలందుకున్నాయి.శ్రీ గణనాథం భజరే అంటూ గణేసుని స్తుతిస్తూ కచేరీని ప్రారంభించిన విద్యార్థులు పలు కీర్తనలు హృద్యంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు (సీనియర్) శ్రీమతి పి. జ్యోతి, యన్. భార్గవి, వి. కరుణ చంద్రిక, పి. సంధ్య ల గాత్ర సంగీతానికి ఆర్. సతీష్ కుమార్ వయోలిన్ పై, వి. గణేష్ మృదంగంపై పి. వెంకటరావు మోర్సింగ్ చక్కని సహకారం అందించారు. కళాశాల గాత్ర అధ్యాపకులు శ్రీమతి సిహెచ్. రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

స్పెల్ బి పోటీలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్కోట పట్టణ కోమలి గ్లోబల్ పాఠశాలల్లో స్పెల్ బి పోటీలు జరిగాయి దీని యొక్కముఖ్య ఉద్దేశం పిల్లలలో పదజాలంపై అవగాహన కలిగించడం కోసం నిర్వహించారు దీనలో మూడవ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు ఇందులో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు రానన్న బాలల దినోత్సవం నాడు బహుమతులు ప్రదానోత్సవం చేయడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతి మహంతి తెలియజేశారు.

జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలి

యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అవనాపు విక్రమ్

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లా నుంచి 49వ రాష్ట్రస్థాయి యోగాసన పోటీల కు వెళ్తున్న క్రీడాకారులు తమ ప్రతిభను చాటి, జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని విజయనగరం జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు అవనా పు విక్రమ్ ఆకాంక్షించారు. జిల్లా నుండి రాష్ట్రస్థాయికి ఎంపికైన 30 మంది క్రీడాకారులు అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పోటీలకు వెళుతున్న సందర్భంగా వారందినీ అసోసియేషన్ అధ్యక్షులు విక్రమ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాకు విశేష ప్రాధాన్యం లభిస్తోందని, ప్రధాని మోదీ సైతం ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. యోగ క్రీడ గానే కాక ఆరోగ్యానికి మనోవికాసానికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని, మన సంస్కృతి సంప్రదాయాల్లో యోగా భాగమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ క్రీడా సంఘం కార్యదర్శి సిహెచ్ వేణుగోపాల్, జిల్లా యోగ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ భమిడిశెట్టి సన్యాసిరావు, యోగా శిక్షకులు, యోగా క్రీడాకారులు పాల్గొన్నారు.

హెచ్ఎం స్వర్ణరాణి ఉద్యోగ విరమణ

ఘన సత్కారం

విశాలాంధ్ర-రాజాం: ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో గత 40 సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలిగా ప్రాంతాల్లో సేవలు అందించిన స్వర్ణరాణి ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా పలువురు ఘనంగా స్వర్ణరాణి ని సత్కరిస్తున్న రాజాం మున్సిపాలిటీ ఆదర్శనగర్ కోలనీ వాసులు,రాజాం మండలం బొద్దాం హైస్కూల్ హెచ్ఎంగా పనిచేసి పదవీ విరమణ గావించిన ఉపాధ్యాయురాలు స్వర్ణరాణి సన్మాన కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఉపాధ్యాయ సంఘం నాయకులు మక్క అప్పలనాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వర్ణరాణి సేవలు కొనియాడారు. రేగిడి, రాజాం మండలాల్లో పనిచేసి అనేక మంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దారన్నారు. అందరితో మంచి స్నేహభావంతో ఆమె మెలగి, పనిచేసిన ప్రతీ చోటా స్థానికుల అభినందనలు అందుకున్నారని తెలిపారు. ఆమె ఆదర్శనీయురాలని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది, పాలకొండ మాజీ జడ్పిటిస్ ఎన్ని రాజు, స్థానిక నాయకులు మద్దు హరనాథ్ తదితరులు పాల్గొని, ఆమె సేవలు కొనియాడారు. ఆమెకు పలువురు ఉపాధ్యాయులు, స్థానికులు ఘనంగా సత్కరించారు. సత్కరించిన రాజాం మున్సిపాలిటీ ఆదర్శనగర్ వాసులు అందరితో మంచి స్నేహభావం ఏర్పరచుకున్న ఉపాధ్యాయురాలు స్వర్ణరాణి కార్యక్రమంలో కోలనీవాసులు కూడా పాల్గొన్నారు. ఆదర్శ్ నగర్ కాలనీలో నివాసం ఉన్నటువంటి సంతకవిటి ఎంఇఓ శాంతికుమారి, అసిరినాయుడు, అడవిపల్లి శ్రీనివాసరావు, జర్నలిస్ట్ రామారావు, గడే అప్పలనాయుడు, గోవిందరావు, జయరాం, షణ్ముఖరావు, మురళి పలువురు కాలనీ మహిళలు తదితరులు పాల్గొని, ఆమె ను ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో సన్మానగ్రహీత మాట్లాడుతూ, తనకు జరిగిన సన్మానానికి ధన్యవాదాలు తెలిపారు. తాను పనిచేసిన ప్రతీ చోటా ప్రజలు తనను ఎంతగానో ఆదరించారని, వారందరికీ కృతజ్ఞతలని చెప్పారు.

చిన్నారులకు బిస్కెట్లతో ఆకలి తీరుస్తారా..?

గ్రామ సర్పంచులను విస్మరిస్తే సహించేది లేదు

మండల సమావేశంలో సభ్యుల ధ్వజం

విశాలాంధ్ర-జామి: పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నా, స్థానికంగా నిర్వాహకుల లోపంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అందుకు ఉదాహరణే మా పరిధిలోని సీతానగరం యూపీ స్కూల్ ను చెప్పవచ్చని మండల వైస్ ఎంపీపీ ఎన్నింటి విజయలక్ష్మి అన్నారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లేకపోవడంతో ఉపాధ్యాయులు బిస్కెట్ ప్యాకెట్లు తెచ్చి ఆకలి తీర్చే దుర్గతి పట్టిందన్నారు. మండల పరిషత్ సమావేశపు హాల్లో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఎస్. అరుణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గతంలో ఎన్నడు లేని విధంగా పూర్తిస్థాయిలో సభ్యులు హాజరయ్యారు. ముందుగా శాఖల వారీగా అధికారులు మాట్లాడుతున్న సమయంలో ప్రతి శాఖలోనూ లోపాలను, అధికారుల తీరును సర్పంచులు, ఎంపీటీసీలు దుయ్యబట్టారు. తమ గ్రామంలో తమకు తెలియకుండా వర్కులను చేసేందుకు తీర్మానాలు అడుగుతున్నారని,సర్పంచుల మనోభావాలను అధికారాలను పట్టించుకోకపోతే ఊరుకునేది లేదని సర్పంచులు హెచ్చరించారు. వెలుగు శాఖలో వివో ఏ లను నిబంధనలకు విరుద్ధంగా తొలగిస్తే సహించమన్నారు. విద్యాశాఖకు సంబంధించి పలు పాఠశాలల భవనాలు శిధిలమవుతున్నాయని వాటిని మరమ్మత్తులు చేసేందుకు దృష్టి సారించాలని కోరారు. భీమసింగి చాకిరేవు చెరువు నుంచి బయటకు నీరు వెళ్లేందుకు ఉండే కాలువలను మూసివేసారని, వాటిని తొలగించాలని భీమ సింగ్ సర్పంచ్ జొన్నాడ వెంకటలక్ష్మి కోరారు. అన్నమ రాజుపేట పంచాయితీ సీతానగరం యుపి స్కూల్లో మధ్యాహ్న భోజనం నిర్వాహకుల మధ్య వాటాల పంపకం సాగుతోందని, దీని కారణంగా విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని దీనిపై దృష్టి సారించాలని వైస్ ఎంపీపీ విజయలక్ష్మి కోరారు. ఇదే పంచాయతీకి సంబంధించి కొందరు అధికార టిడిపికి చెందిన నాయకులు పంచాయతీ కార్యాలయంలో పెత్తనం చెలాయిస్తున్నారని, గ్రామంలో సమస్యలు ఉంటే తనతో చర్చించి పరిష్కరించుకోవాలని,పత్రికలలో వార్తలు వేయిస్తే పరిష్కారం కావని గ్రామ సర్పంచ్ చెల్లూరు సూరిబాబు సూచించారు. అలాగే మండలానికి పశువుల షెడ్లు మంజూరును గ్రామ సర్పంచులకు తెలియకుండా చేస్తే కుదరదని సర్పంచులంతా వెటర్నరీ అధికారులకు సూచించారు. పింఛన్ల పంపిణీలో అధికార పార్టీ నాయకులకు పెద్ద పేట వేయడమే కాక ప్రస్తుత సర్పంచులను కించపరిచేలా వ్యవహరిస్తున్నారని, కార్యదర్శులకు ఈ విషయమై నచ్చ చెప్పాలని అధికారులను కోరారు. సమావేశంలో భాగంగా ఇటీవల మరణించిన సిపిఎం కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాప వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఎం. సతీష్, తహసిల్దార్ ఐ. కృష్ణలత, జడ్పిటిసి గొర్ల సరయు, వైస్ ఎంపీపీ గేదల వెంకటరావు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.